
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 30, మార్చి 2024 పేజీలు: 04






# ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చేయాలి

- రాజకీయ చీడపురుగు కడియం
- బ్లాక్ మెయిల్ చేసి పదవులు పొందుతారు
- కనీస నైతికతలేని నేత కడియం
- దళిత నాయకులను ఎదగనీయని కుట్రదారు
- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 29:

**కనీస నైతికత, వయస్సు**పై గౌరవం ఉంటే ముందుగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తర్వాత ఏ పార్టీలోనైనా చేరాలని కడియం శ్రీహరికి మాజీ చీఫ్ విప్ హనుమకొండ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. నిత్యం నీతులు చెప్పే శ్రీహరి కనీసం ఈ సారైనా పాటించాలని సూచించారు. ఏ పార్టీలో ఉన్నా, స్వలాభం కోసం, నీ రాజకీయ ఎదుగుదల కోసం ఆ పార్టీలో తనకన్నా ముందున్న నాయకులను, కార్యకర్తలను అణచివేసి అహంకారపూరితంగా వ్యవహరించిన కుట్రలు అనేకం ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి, పెద్ది సుదర్శన్ రెడ్డి గతంలో టీడీపీలో పని చేసినపుడు ఆ పార్టీ నేత చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసి అనేక పదవులు అనుభవించారని గుర్తుచేశారు. ఎదుగుతున్న దళిత నాయకులపై కుట్రలు చేసి, చాడీలు చెప్పిన మిగతా 2లో..

# ఆధారాల్లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదు




- దందాలు చేసే సంస్కృతి ఝాన్సీ రెడ్డికి లేదు
- కాకిరాల హరి ప్రసాద్ పిఎసిఎస్ చైర్మన్

వివరాలు 02లో..



# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

## రావినూతల విచారణ గురువులు ఫాదర్ అమృతయ్య ఆధ్వర్యంలో సిలువ మార్గం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు మార్చి 29:

బోనకల్లు మండలం చొప్పకట్లపాలెంలో పవిత్ర శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా రావినూతల విచారణ గురువులు ఫాదర్ అమృతయ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు పొందిన శ్రమలను గూర్చి తెలియజేస్తు గ్రామ వీధులలో శిలువను మోస్తూ శిలువ మార్గం నిర్వహించారు.ఏసు మరణం ప్రజల పాప విమోచనకు కారణమైన మరణం,కావున ఈ శుక్రవారాన్ని శుభదాయకం అని క్రైస్తవులు నమ్ముతారు,క్రీస్తు శ్రమలను తెలియజేస్తూ,క్రీస్తును ఆరాధిస్తు ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ ఏసుక్రీస్తు మిగతా 2లో..



# ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

నీచమైన చరిత్ర అంటూ విమర్శించారు. గత అహంకార పూరిత చర్యలు మరిచి తెలంగాణ కోసం నేనూ, కెటీఆర్, పెద్ది నిస్వార్థంతో పార్టీలోకి ఆహ్వానించామన్నారు. బీఆర్ఎస్‌లోకి రాగానే నీ స్వార్ధానికి విజయరామారావు, పరమేశ్వర్, దొమ్మాటి సాంబయ్య, పసునూరి దయాకర్, అరూరి రమేష్ లు నీ కోసం, నీపదవుల కోసం బలైపోయారని వివరించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను రాజయ్యను కాదని నీకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారన్నారు. నీతి నిజాయితీ అంటూ నీవు బ్లాక్ మెయిల్ చేసి నీ బిడ్డ కోసం వరంగల్ ఎంపీ టికెట్ సాధించావని వివరించారు. నీ మీద, కావ్య అభ్యర్థిత్వం పై అనేక మంది ఉద్యమకారులు, దళిత సంఘాలు వ్యతిరేకించినా వారిని ఒప్పించే ప్రయత్నం చేశారన్నారు. కానీ, రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీతో ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసుకుని నువ్వూ, నీ బిడ్డ ఓ లేఖను విడుదల చేయడం సిగ్గుచేటన్నారు.

**పదవులన్నీ అనుభవించిన కడియం..: పెద్ది సుదర్శన్ రెడ్డి**

పార్టీలోకి వచ్చిన కొద్ది కాలానికే ఎన్ని పదవులు ఉంటే అన్నింటిని అనుభవించిన చరిత్ర కడియం శ్రీహరిదంటూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. పార్టీ అన్ని పదవులు అనుభవించి అధికారం కోల్పోగానే ద్రోహం చేసే చరిత్ర కడియం శ్రీహరిదంటూ విమర్శించారు. ఇప్పటి నుంచి శ్రీహరి రాజకీయ విలువలు, నిజాయితీ అంటూ నీతులు చెప్పడం మానుకోవాలని సూచించారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకాల మంతా టీడీపీలో ఉండి తర్వాత టీఆర్ఎస్‌లో చేరినా నీకు ఎంపీ పదవి, ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, నీ కోసం వరంగల్ ఎంపీ ఉప ఎన్నికలు తెచ్చారని వివరించారు. తర్వాత ఖాళీగా ఉంటున్నావంటే మరోసారి ఎమ్మెల్సీ ఇచ్చారని చెప్పారు. ఎమ్మెల్సీగా ఉంటూ స్టేషన్ ఘన్ పూర్ లో రాజకీయం చేస్తే అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని నీకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారన్నారు. తాజాగా నీ బిడ్డకు ఎంపీ టికెట్ సైతం ఇచ్చారని చెప్పారు. ఇన్ని పదవులు అనుభవించేందుకు ఎందరో దళిత, ఉద్యమ నాయకులు త్యాగాలు చేశారనే అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పుడు రాత్రికి రాత్రి కాంగ్రెస్ లో చేరేందుకు ప్యాకేజీకి సిద్ధమయ్యావని అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉంటూ నీతులు చెప్పడం నీకు రివాజుగా మారిందన్నారు. కడియం లాంటి వ్యక్తుల నుంచి కాంగ్రెస్ పార్టీ వాళ్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.. రేపటి నుంచి కాంగ్రెస్ లో కూడా ఇద్దరిని కలువనియ్యరని గుర్తుచేశారు.మా పార్టీ నుంచి వచ్చే వారి పట్ల కాంగ్రెస్ నాయకులు జాగ్రత్తవహించాలని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో జడ్పీ చైర్మెన్ సుధీర్‌కుమార్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర , నన్నపునేని, నాయకులు జోరిక రమేష్, నాగుర్ల, మర్రియాదవరెడ్డి, సుదందర్ రాజు తదితరులు పాల్గొన్నారు. మైనారిటీ నేత నయీమొద్దీన్ అధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద కడియం దిష్టి బొమ్మ దహనం చేశారు.

## ఆధారాల్లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- దందాలు చేసే సంస్కృతి ఝాన్సీ రెడ్డికి లేదు
- కాకిరాల హరి ప్రసాద్ పిఎసిఎస్ చైర్మన్



తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 29: అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇసుక గ్రానైట్ ఇతర దందాలు చేసే సంస్కృతి ఝాన్సీ రెడ్డికి లేదని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి లతో కలిసి మాట్లాడుతూ సేవే పరమార్ధంగా రాజకీయాల్లోకి వచ్చిన ఝాన్సీ రెడ్డిపై పలువురు అసత్య ఆరోపణలు చేయడం దారుణమన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఇసుక దందా మైనింగ్ దందా భూదందా లు చేస్తున్నారని ఝాన్సీ రెడ్డి పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆమె జీవిత చరిత్ర తెలిస్తే ఎవరు ఆమెపై బురద చల్లే ప్రయత్నం చేయబోరన్నారు. నిజాయితీగా పైసా పైసా కూడబెట్టుకొని ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చారే తప్ప , ఆమెకు ప్రజల రక్తం పీల్చే కుసంస్కృతి లేదన్నారు. బీఆర్ఎస్ నేతలకు,ఇతర నాయకులకు అక్రమ ఆదాయంపై ఆలోచనలు ఉంటాయే కానీ మా నిస్వార్ధ నాయకురాలికి ఉండవన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యేగా పోటీ చేద్దాం అనుకున్న ఝాన్సీ రెడ్డికి పౌరసత్వ సమస్య రావడంతో వారసత్వాన్ని బరిలోకి దించి న్యాయంగా గెలిపించుకుం దని గుర్తు చేశారు.ఎవరైనా ఆరోపణలు చేసినప్పుడు ఆధారాలు చూపించాలన్నారు. పైకి ఉమ్మేస్తే ఉమ్మేసిన వారిపైనే పడుతుందనే విషయాన్ని గుర్తెరగాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని, వారి సంకల్పానికి ప్రజలు సహకారం అందించాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్, మచ్చ లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, బిక్షం గౌడ్, నల్లపు వెంకన్న, నల్లపు రాజు, పెండ్లి మహేందర్ రెడ్డి, నల్లతీగ రవి, బిజ్జాల అనిల్, దేవేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

(మొదటిపేజీ తరువాయి..)



మార్గంలో నడుస్తూ సాటి వారి పట్ల ప్రేమ, గౌరవంతో ఉండాలని ,శాంతి సమాధానంతో ఏసు ప్రేమలో జీవించాలని నారపోగు బాబురావు ప్రార్థించారు.ఈ ప్రార్ధనలో దీక్షపరులు కోటపర్తి వేణు,దారెల్లి అశోక్,దారెల్లి నరేందర్,మోదుగు జస్వంత్, వంగూరి కార్తీక్, ఆదిమల్ల ప్రవీణ్, మర్రి శాంత కుమారి, పొడపాటి విజయమ్మ, దారెల్లి స్వాతి, సంఘ పెద్దలు మరియు సంఘస్తులు పాల్గొన్నారు.

**చిరునోముల గ్రామంలో:** మానవాళి రక్షణ కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి ఏసుక్రీస్తు అని బోనకల్ మండలంలో చిరునోములలో ఆర్.సి.యం చర్చి సంఘ కాపరి నిమ్మతోట జనార్ధన్ అన్నారు. ఏసుక్రీస్తు మరణించిన దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం చిరునోములలో ప్రధాన రహదారుల వెంట ఏసుక్రీస్తు అనుభవించిన శ్రమలను జ్ఞాప్తికి తెచ్చుకొని వేషధారులతో శిలువ మార్గాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసు మర ణాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపించారు.ఈ ప్రార్థనలో సంఘ కాపరి నారపోగు బాబు రావు, నిమ్మ తోట జనార్ధన్,దీక్ష పరులు గుర్రాల సాయి లు, శ్యవల రాజేష్, కారణ పుడి నాగరాజు, వేమ ఇశ్రాయేలు, వేమ గోపి,ప్రశాంత్, వేమ సృజన, సంఘ పెద్దలు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీపురం గ్రామంలో:** బోనకల్ మండలంలో కతోలికలు బహిరంగ సిలవ మార్గమును నిర్వహించారు. ఏసుప్రభువు పాపాల కొరకే ప్రాణం ఇచ్చారని పాప క్షమాపణ దొరుకుతుందని సెలవులు దయ కరుణ జాలి క్షమాగుణం తోటి వారి పట్ల ప్రేమను కలిగి ఉండాలని ఉద్దేశిం చారు. ఈ సిలువ మార్గంలో ఆర్సియం చర్చి నుండి ప్రారంభమై గ్రామపురవీధులలో 14 స్థలాల వాటి అర్ధములు విలువలు ప్రజలకు తెలిసేలా లక్ష్మీపురం ఖమ్మంలో ప్రదేశించారు. గ్రామాల నుంచి క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది. భక్తి గీతాలను ఆలపిస్తూ శిలువ శ్రమల పాటును ధ్యానించారు. ఈ కార్యక్రమంలో రెవిడెన్స్ ఫాదర్ మలమంటి ఏసురత్నం, గ్రామ పాస్టర్ ఇరుగు రాజు, లక్ష్మీపురం దీక్ష బృందం, సంఘ పెద్దలు క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొన్నారు.





# ప్రముఖ కిరాణా వ్యాపారి దొడ్డ శ్రీనివాస్ మృతి



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 29:** పట్టణానికి చెందిన పద్మ కిరాణం యజమాని, దొడ్డ శ్రీనివాస్ మృతి పట్ల కిరణ మర్చంట్ వెల్ఫేర్, కిరాణా వర్తక సంఘం మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశాయి. మృతుడు దొడ్డ శ్రీనివాస్ గతంలో కిరాణా మర్చంట్ వెల్ఫేర్ అధ్యక్ష పదవి, కిరాణా వర్తక సంఘం అధ్యక్ష పదవిని చేపట్టారు. ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురికాగా గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది. గత పది రోజుల క్రితం అస్వస్థతకు గురికావడంతో జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో అడ్మిట్ కాగా శుక్రవారం వారు మృతి చెందారు. ఈ సందర్భంగా కందుకూరి హరిప్రసాద్, నంగునూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ దొడ్డ శ్రీనివాస్ కిరణం షాప్ నడుపుకుంటూ రైస్ మిల్లును లీజుకు తీసుకొని నడుపుకుంటూ పేద ప్రజలకు బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందించేవారని అన్నారు. అంతేకాకుండా సేవా కార్యక్రమాల్లో ముందుండి గోశాలకు గోవుల దాన, కార్యక్రమాలను చేపడుతూ తన ప్రతి పుట్టినరోజు వేడుకలు, పండుగల సందర్భంగా కృష్ణ మందిరం ఆలయంలో ఆడపడుచులకు చీరల పంపిణీని చేయడమే కాకుండా, అన్నదాన కార్యక్రమాలు చేపట్టి సేవా కార్యక్రమాల్లో ముందుండేవారని అన్నారు. వేసవికాలం వచ్చిందంటే ప్రారంభం నుండి అయిపోయేంతవరకు పట్టణ ప్రజలకే కాకుండా పట్టణానికి వచ్చిన మారుమూల గ్రామాల ప్రజలకు త్రాగునీటి, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఆటోల ద్వారా కూడ పట్టణమంతా కలియ తిరుగుతూ ప్రజలకు త్రాగునీరు, మజ్జిగ సదుపాయాన్ని కల్పించి తన సొంత ఖర్చులతో ఎనలేని సేవా అందించి మరువలేని ప్రముఖుడిగా మంచి సేవా దృక్పథం కల వ్యాపారిగా దొడ్డా శ్రీనివాస్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణను విజయవంతం చేద్దాం

## ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్ లో నేడు నిర్వహించే బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా శిబిరానికి వనపర్తి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నిర్వహించే ఒకరోజు శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, ఏఐసీసీ సమన్వయకర్త కొప్పుల రాజు, టిపిసిసి వార్ రూమ్ చైర్మన్ పవన్ మల్లాడి, ఉమ్మడి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగే శిక్షణ శిబిరానికి విధిగా హాజరుకావాలని కోరారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చుడాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 29:** వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని మంచినీటి బావిని సందర్శించి నీటి సరఫరా ప్రణాళిక గురించి తెలుసుకున్నారు. నీటి సరఫరా తీరు చందులను చైర్మన్ రామచంద్రయ్య, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో సురక్షిత తాగు నీటి సరఫరా చేయాలన్నారు. ఇంట్రా టౌను లీకేజీలు అరికట్టాలని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఎస్డీఎఫ్ నిధులు నుంచి ఖర్చు చేయాలని చెప్పారు. తాగు నీటి సమస్యపై ఎవరు ఫోన్ చేసినా పరిష్కరించాలని తెలిపారు. తాగు నీటి ఎద్దడి లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎక్కడ మంచినీటి సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు శ్రీనివాసరావు, కొలుపుల శంకర్, నాయకులు జలకం శ్రీనివాస్, దొంగరి శంకర్, కర్నే నాగరాజు, జైసింగ్,జంపా,ముదసాని సురేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో




**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 29::** బోనకల్ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని పాత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కేక్ కట్ చేసి అందరికీ స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు,గూడు,గుడ్డ ఇవ్వాలని నినాదంతో ఆనాడు రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులకు వ్యతిరేకంగా 1982వ సంవత్సరం మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోని అధికారం చేపట్టి, ఎన్నో వినూత్న మైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని అన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పక్కా గృహాలు జనతా వస్త్రాలు, రైతులకు తక్కువ ధరకే కరెంటు, మహిళలకు ఆస్తిలో సగం హక్కు, పటేల్ పట్వారి వ్యవస్థని రద్దుచేసి మండల వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు మహిళలకు రాజకీయంగా ప్రవేశం కల్పించి చట్టసభల్లో పంపించిన ఘనత తెలుగుదేశం కి దక్కుతుందని అన్నారు తెలుగువారి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల వ్యాపించ చేసిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు, ఆనాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కోసం పనిచేస్తుందని ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో తెలుగుదేశం పార్టీ పొత్తు కోసం అనేక పార్టీలు పాకులాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సాదినేని హనుమంతరావు, తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, తెలుగుదేశం నాయకులు బందం అనిల్,గంగుల శ్రీనివాసరావు, మండిపూడి గోర్కే, సూర్యదేవర రమేశ్,రావూరి మంగయ్య ,ఎస్కే ఖాసీం సాహెబ్, కన్నెపోగు రవీంద్ర,తాత శ్రీనివాసరావు,కంచేటి వెంకటేశ్వర్లు, మామిళ్ల కొండలరావు, చావా సురేష్, పులగం హనుమంతరావు,పంజి దాసు,మేడిపల్లి శ్రీనివాసరావు, రాచ బంటి నవీన్,ఎస్.కె నాగులు,గౌరాజు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ "42"వ ఆవిర్భావ దినోత్సవం

## ప్రతి పేదవాడికి గుడ్డ గూడు అందించిన ఏకైక ప్రభుత్వం టిడిపి!

## తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల!

**జయశంకర్ నాగర్ కర్నూల్ ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ మార్చ్ 29 :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు తెలుగుదేశం పార్టీ "42" ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇంటి ఆవరణలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగినది ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభిమానులకు కార్యకర్తలకు నేతలకు "42"వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ 1982లో ఇదే రోజున హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీని శ్రీ నందమూరి తారక రామారావు ప్రకటించారు రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ ఇటు పార్టీలోనూ అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై ఉంది తెలుగుదేశం పార్టీ ఇక ముందు కూడా ఇదే అంకిత భావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తుంది అని అన్నారు




తెలుగుదేశం పార్టీ వ్యవస్థపకులు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేదల పెన్నిధి సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డను అందించి ప్రతి పేద వాడి గుండె లో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు తెలుగు జాతి పేరును కీర్తి ప్రతిష్టలకే వన్నె తెచ్చిన కృషి వరుడు శ్రీ నందమూరి తారక రామారావు అని అన్నారు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలుగు రాష్ట్రాలలో జెండా ఎగరేసి అధికారం చేపడతాదని ధీమ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ మండల అధ్యక్షులు రాము ఉపాధ్యక్షులు శ్రీరామ శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**జయశంకర్ నాగర్ కర్నూల్ ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ మార్చ్ 29:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సెంటినరీ ఎంబి చర్చ్ లో శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా చర్చ్ చైర్మన్ కె.ఎస్ జోసెఫ్ మాట్లాడుతూ లోకంలోని ప్రతి ఒక్కరి పాప పరిహారార్థ నిమిత్తమై ప్రభువైన యేసుక్రీస్తు వారు సిలువపై రక్తము కార్చి మృతినుందాడని అందు నిమిత్తమే ప్రతి ఒక్కరు శుభ శుక్రవారం గా జరుపుకుంటున్నామని అన్నారు. లేఖనాల్లో రాసి ఉన్న దాని ప్రకారంగా ప్రభువైన ఏసుక్రీస్తు వారు సిలువ పై మృతి నొంది తర్వాత మూడు రోజులకు తిరిగి మృత్యుంజయుడుగా లేచాడని అన్నారు.అనంతరము ఏసుక్రీస్తు సిలువ వేయబడు సమీపంలో మాట్లాడిన 7 మాటలను గురించి సంఘ పెద్దలు క్రైస్తవులందరికీ విపులీకరించి చెప్పారు.ఈ ఆరాధన కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏలియా నథనీల్ మరియు మహిళలు,యవనస్తులు,పెద్దలు సుమారు 250 మంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

### రోడ్ల అభివృద్ధితో పాటు పాలిటెక్నిక్, బాలుర, బాలికల వసతి గృహాలకు వాడనున్న నిధులు : ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో మంజూరై పనులు చేయక వెనక్కి మళ్ళీ పోయిన నిధులను సీఎం రేవంత్ రెడ్డి ఒప్పించి 85.50 కోట్లు మంజూరు చేయించినట్లు స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి పాలిటెక్నిక్ కళాశాల, బాలికల బాలుర వసతి గృహాలను మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వెనక్కి వెళ్లిన నిధులను వెంటనే మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మేఘారెడ్డి విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే స్పందిస్తూ మంజూరు చేయడంతో ముఖ్యమంత్రి అంత రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఉమామహేశ్వర క్షేత్రంలో నిత్య అన్నదానం నిలిపివేత : ఈవో శ్రీనివాసులు




**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మార్చ్ 29:** శ్రీశైల ముఖ ద్వారం గా పిలువబడుతున్న ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో నేడు నిత్య అన్నదాన కార్యక్రమం నిలిపివేయడం జరుగుతుందని ఆలయ కమిటీ ఈవో శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం శ్రీశైలం ఉత్తర ద్వారం ఉమామహేశ్వర దేవస్థానం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 30వ. తేదీ రోజున శుభకార్యాలు ఎక్కువగా ఉన్న సందర్భంగా ఉమామహేశ్వర దేవస్థానం నందు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిలిపివేయడం జరుగుతుందన్నారు. దేవస్థానము నందు ఉన్నటువంటి కొంత మంది సిబ్బంది శుభకార్యాలకు వెళుతున్న సందర్భంగా ఉమామహేశ్వర దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమం 30వ తారీకు నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.లితిరిగి 31 వ. తేదీ రోజున యధావిధిగా అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. విషయాన్ని దృష్టిలో పెట్టుకొని భక్తులు సహకరించాలని ఆలయ కమిటీ ఈవో శ్రీనివాసులు కోరారు.

# మూవీ,టీవీ ఆర్టిస్ట్ దూడిపాల వీరభద్రం మృతి

### తన మృతదేహాన్ని ఖమ్మం మమతా మెడికల్ కాలేజీకి డొనేట్ చేసిన వీరభద్రం

### వీరభద్రం మృతి(టిఎన్టిడిఏయు) యూనియన్ కి తీరని లోటు

### వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్





**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 29:** మధిర రంగస్థలం నటుడు,ఎన్నో సినిమాలలో మరెన్నో టీవీ సీరియల్ లో అద్భుతంగా నటించినటువంటి వ్యక్తి దూడిపాల వీరభద్రం మృతి తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కు తీరనిలోటని ఆ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మధిర ప్రాంతానికి చెందిన వ్యక్తి కొన్ని వందల స్టేజీలపై అద్భుతమైన నాటకాలను ప్రదర్శిస్తూ.. అదే క్రమంలో ఆర్టీసీలో ఉద్యోగగా విధులు నిర్వహిస్తూ... కళారంగంపై మక్కువతో సినీ ఇండస్ట్రీలో ఆర్టిస్ట్ గా ఎదగాలని తపనతో వీరభద్రం హైదరాబాదు తరలి వచ్చారని మరి అక్కడ ఎన్నో సినిమాలలో మరెన్నో టీవీ సీరియల్ లో నటిస్తూ ఎంతోమందికి వేషాలు ఇప్పించుకుంటూ సహాయ సహకారాలు అందించేవాడని, అదే కాక తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఫౌండర్ నెంబర్ గా ఉంటూ యూనియన్ అభివృద్ధికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. అదేవిధంగా మా అసోసియేషన్ లో కూడా నెంబర్ షిప్ కలిగినటువంటి వ్యక్తి వీరభద్రమని మరి ఏ క్యారెక్టర్ నైనా అలవోకగా నటిస్తూ సినీ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు కు వచ్చే సమయంలో అనారోగ్యానికి గురై మృతి చెందడం చాలా బాధాకరమని ,మరో గొప్ప విషయం మరో గొప్ప విషయం చెప్పాలంటే వీరభద్రం సమాజంలో ఎన్నో సేవలు చేసుకుంటూ గత ఐదు సంవత్సరాల క్రితం తన మరణ అనంతరం తన దేహాన్ని మమత మెలికల్ కాలేజీకి డొనేట్ చేయటం నిజంగా ఆయన వ్యక్తిత్వం ఏమిటో నిరూపించారని రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో 1300 మంది సభ్యులు ఉన్నారని మరి ప్రతి ఒక్కరికి పరిచయం ఉన్న వ్యక్తి వీరభద్రమని అలాంటి వ్యక్తికి ఇలా కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో యూనియన్ పెద్దలు ఆర్టిస్టులు వారి సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారని అన్నారు.వీరభద్రం కి ఫోన్ ద్వారా నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, యూనియన్ ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము, యూనియన్ ప్రెసిడెంట్ రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పద్మ రేఖ, జనరల్ సెక్రటరీ నూకరాజు, కోశాధికారి ఎస్సారెస్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ లు రామ్మోహన్, రజిని శ్రీకళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేపీ రెడ్డి , పి ఆర్ ఓ గోంగూర శ్రీనివాసరావు మరియు ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, యూనియన్ లో ఉన్న సీనియర్ ఆర్టిస్టులు సభ్యులు వందల సంఖ్యలో వీరభద్రం మృతికి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీగణేష్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా పలు చర్చి లలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ





**ఫోకస్ న్యూస్ కంటోన్మెంట్:** గుడ్ ఫ్రైడే పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు చర్చిలలో క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీగణేష్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ... ముందుగా నియోజకవర్గ ప్రజలకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుతూ, యేసు క్రీస్తూ మహా త్యాగానికి గుర్తు ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తూ జీసస్ చేసిన త్యాగానికి గుర్తుగా జరుపుకునేదే గుడ్ ఫ్రైడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైకల్ అబ్రహం, రేమన్ హర్వర్డ్, సెబాస్టిన్, నరేష్, రాకేష్, బిక్షపతి, విష్ణు, ఈజిన్, సింద్రా, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.